# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# వరంగల్ హనుమకొండ

సోమవారం 2 అక్టోబర్ 2023
MONDAY, OCTOBER 2, 2023

WARANGAL HANUMAKONDA

పేజీలు PAGES : 16





# మినీ అంగన్‌వాడీల అప్‌గ్రేడ్

**విరమణ వయస్సు 65 ఏళ్లకు పెంపు**

- రిటైర్ అయిన వారికి ఆర్థికసాయం
- మరుసటి నెల నుంచే ఆసరా పింఛన్
- దురదృష్టవశాత్తు మరణిస్తే తక్షణ సాయం
- టీచర్లకు రూ.20వేలు..
- ఆయాలకు రూ. 10వేలు
- హనుమకొండ జిల్లాలోని 27 మినీ అంగన్‌వాడీ కేంద్రాల ఉన్నతీకరణ
- ఉత్తర్వులు జారీ చేసిన సర్కారు

రాష్ట్రంలోని అంగన్‌వాడీ టీచర్లు, మినీ అంగన్‌వాడీల సహాయకులకు రాష్ట్ర సర్కారు తీపి కబురు చెప్పింది. మినీ అంగన్‌వాడీ కేంద్రాలను అప్‌గ్రేడ్ చేయడంతో పాటు విరమణ వయస్సును 65 ఏళ్లకు పెంచింది. అలాగే రిటైర్‌మెంట్ సమయంలో టీచర్లకు లక్ష రూపాయలు, హెల్పర్లకు రూ. 50వేలు అందజేయనున్నది. ప్రమాద బీమా, ఎక్స్‌గ్రేసియా సౌకర్యం కల్పించింది. అంగన్‌వాడీ టీచర్లపై ఒత్తిడి తగ్గించేందుకు ప్రత్యేక యాప్‌ను రూపొందిస్తున్నది. దురదృష్టవశాత్తు మరణిస్తే తక్షణ ఆర్థికసాయం ఇవ్వనున్నది. విరమణ చేసిన మరుసటి నెల నుంచి ఆసరా పింఛన్ అందించాలని నిర్ణయించింది. ఉత్తర్వు కాపీని ఇటీవల అంగన్‌వాడీ యూనియన్ల నాయకులకు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అందజేశారు. ప్రభుత్వ తాజా నిర్ణయంతో హనుమకొండ జిల్లాలోని 27 మినీ కేంద్రాలు మెయిన్ అంగన్‌వాడీ కేంద్రాలుగా మారనున్నాయి.

- హనుమకొండ, అక్టోబర్ 1

2లో

కేసీఆర్ సర్కారు కృషి ఫలితం

ఎట్టకేలకు పదేళ్ల తర్వాత ప్రకటించిన ప్రధాని మోదీ

మేడారం వనదేవతల పేరిట విశ్వవిద్యాలయం



ములుగు గట్టమ్మ వద్ద ఉన్న గిరిజన యూనివర్సిటీ కోసం రాష్ట్ర ప్రభుత్వం 2018లో కేటాయించిన భూమి

# గిరిజన వర్సిటీ కల సాకారం

- ఎన్నికల వేళ బీజేపీ గిమ్మిక్కు రాజకీయాలు
- ఇన్నేళ్లుగా పోరాడుతున్నా పట్టించుకోని కేంద్రం
- ఏజెన్సీలో మిన్నంటిన సంబురం

IV

రాష్ట్ర విభజన హామీల్లో ఒక్కటైన గిరిజన విశ్వవిద్యాలయాన్ని ములుగులో ఏర్పాటుచేయాలని గల్లీ నుంచి ఢిల్లీ దాకా బీఆర్ఎస్ పోరాటాలు చేయడంతో పాటు కేంద్ర ప్రభుత్వ పెద్దలకు సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఎన్నోమార్లు విన్నవించినా పట్టని మోదీ సర్కారు.. తీరా ఎన్నికలు సమీపించిన వేళ గిమ్మిక్కులు చేస్తూ తెలంగాణపై ఎక్కడలేని ప్రేమను చూపిస్తున్నది. మొదటీనుంచి 'తెలంగాణ ఏర్పాటు'పై విషం కక్కుతున్న ప్రధాని.. జనం ఓట్ల కోసం సీట్ల కోసం ఎట్టకేలకు ట్రైబల్ యూనివర్సిటీపై ప్రకటన చేశారు. వర్సిటీ కోసం రాష్ట్ర ప్రభుత్వం ములుగులో ఐదేళ్ల క్రితం స్థలం కేటాయించి కేంద్రానికి అప్పగించినా తాత్సారం చేస్తూ వచ్చింది తప్ప ఎలాంటి స్పందన లేకపోవడంపై రాష్ట్ర మంత్రులు, ఎంపీలు సమయం వచ్చినప్పడల్లా నిరసనలు తెలిపారు. కాగా రాష్ట్ర ప్రభుత్వ పోరాట ఫలితంగా గిరిజనులకు ఉన్నత విద్య సాకారం కానుండడంపై ములుగు ఏజెన్సీలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

- ములుగు, అక్టోబర్ 1(నమస్తే తెలంగాణ)



మంత్రి కేటీఆర్ నగర పర్యటనపై సన్నాహక సమావేశంలో సూచనలిస్తున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, పక్కన చీఫ్ విప్ దాస్యం

# రామన్న పర్యటనపై సన్నాహక సమావేశం

- మంత్రి కేటీఆర్ పర్యటనకు విస్తృత ఏర్పాట్లు చేయాలి
- ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్న మంత్రి
- సంక్షేమ పథకాల లబ్ధిదారులతో భారీ సభ
- రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- పాల్గొన్న చీఫ్ విప్ దాస్యం, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా, ఎమ్మెల్యే నన్నపునేని, మేయర్ సుధారాణి

12

# కాంగ్రెస్ దివాళా కోరు పార్టీ

- రాష్ట్రానికో పాలసీ అమలు చేస్తున్న ఆ పార్టీ మాటలు నమ్మితే ఆగమైతం
- బీజేపీ విధానాలు నచ్చకే బీఆర్ఎస్‌లో చేరికలు
- స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి
- ఎమ్మెల్యే అభ్యర్థిత్వానికి సంపూర్ణ మద్దతు ప్రకటించిన నాయకులు

10



పీచర గ్రామంలో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

# చిల్లర రాజకీయాలు మానుకోవాలి



నర్సంపేట మండలంలోని రైతులకు పంట నష్టపరిహారం చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

- ప్రతిపక్షాలకు రాష్ట్రంలో ఎలాంటి రోల్ లేదు
- నర్సంపేట నియోజకవర్గానికి రూ. 42 కోట్ల పంట నష్టపరిహారం మంజూరు
- నాడు పరిహారం అందించనోళ్లు మాట్లాడడం హాస్యాస్పదం
- 50 శాతం సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు అందిస్తున్నాం : ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి
- అన్నదాతలకు పరిహారం చెక్కుల పంపిణీ

3

- ప్రజలను మభ్యపెడుతున్న కాంగ్రెస్
- కర్ణాటకలో అధికారంలోకి వచ్చాక ఎన్నికల హామీలు గాలికి..
- పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి
- నీరుకుళ్లలో పల్లె దవాఖాన ప్రారంభం
- పోలారం, చౌళ్లపల్లి టు ఒగ్గెనిపల్లి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

12

# సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి



నీరుకుళ్లలో పల్లె దవాఖానను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి